
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280


# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 315 | హైదరాబాద్ | బుధవారం | 31 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-

• నా జన్మ ధన్యమైంది.. సీఎం రేవంత్ రెడ్డి • రైతుల ఖాతాల్లో రూ.12,289 కోట్లు జమ • సంతోషం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ • రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల • రైతు ప్రయోజనాలే ముఖ్యమన్న సీఎం రేవంత్ • 10.84 లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తింపు • రూ.లక్షన్నర లోపు రుణాలన్నీ మాఫీ • ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన • పేదలకు మేలు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





# ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** రాజకీయ ప్రయోజనాలు కంటే రైతు ప్రయోజనాలే ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీ వద్ద రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులున్నా రెండో విడత రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీ చేయడంతో తమ జన్మ దన్యమైందన్నారు. ఎంత నష్టం వచ్చినా రైతులు వ్యవసాయం వదలడం లేదని గుర్తు చేశరు. రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటం కోసం రుణమాఫీ దోహదపడుతుందన్నారు. **రాహుల్ సంకల్పమే...** రైతు రుణమాఫీ రాహుల్ గాంధీ సంకల్పమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రుణమాఫీ చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎవరూ సంకించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమే అని నిరూపించిందని చెప్పారు. పంటల బీమా, ఆహార భద్రత పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ అని అన్నారు. బ్యాంకులతో వన్‌టైమ్ కాదు ఫుల్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. **ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన : భట్టి...** తమ ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ సాధ్యం కాదన్న నోరులు మూయించి అమలు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఈ రోజు రూ.లక్షన్నర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. రాహుల్ సంకల్పం వల్లే రుణమాఫీ అమలు చేశామన్నారు. **రూ.12,289 కోట్లు రుణమాఫీ..** ఈరోజు జరిగిన కార్యక్రమంలో రూ. 12,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సుమారు 10.84 లక్షల మంది రైతులకు రూ.లక్షన్నర రుణమాఫీ వర్తించిందన్నారు.

వివరాలు 2లో

## ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి: మోదీ



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** త్వరలోనే ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి మోదీ ప్రస్తావించారు. గత కొన్నేళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశ పెరుగుతోందన్నారు. గతేడాది మాదిరిగానే ఈ సంవత్సవరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ పేరుతో ఈసారి ఆగస్టు 15న కూడా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకంతో సెల్ఫీని http://hargartiranga.com వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. దయచేసి ఈ సంవత్సరం కూడా ప్రజలు తమ సలహాలు, సూచనలు పంపాలన్నారు.



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** నిన్న శాసనసభ సుదీర్ఘంగా సాగిన నేపథ్యంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కీలక సూచన చేశారు. సమావేశాలకు తాము సహకరిస్తామని, వచ్చే సెషన్‌ను 20 రోజుల పాటు నిర్వహించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన అనంతరం సభాపతి ప్రసాద్ కుమార్ అనుమతితో ఈ సూచన చేశారు.ఒకేరోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభను మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు నడిపారని తెలిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నామన్నారు. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారని.. వారూ మాట్లాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు.

వివరాలు 2లో

## సమావేశాలకు సహకరిస్తాం..వచ్చే సెషన్‌ను 20 రోజులు నిర్వహించాలి: కేటీఆర్




## జీఎస్టీ కుంభకోణాన్ని సీబీఐకి బదిలీ చేయాలి: రాజాసింగ్

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై30:** తెలంగాణ రాష్ట్రంలో తాజాగా వెలుగు చూసిన జీఎస్టీ కుంభకోణాన్ని సిఐడి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను కోరారు. మంగళవారం అమిత్‌షాకు లేఖ రాశారు. తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖ విభాగంలో రూ.1000 కోట్ల అవినీతి జరిగిందని నిర్ధారిస్తూ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో ఏ5గా రాష్ట్ర మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ పేరును పోలీసులు పేర్కొన్నారని అన్నారు.తాజాగా ఈ కేసును సీఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి జీఎస్టీ పన్ను ఎగవేతదారులకు సహకరించినట్టు అంతర్గత ఆడిటింగ్‌లో అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే సీఐడీ నుంచి సీబీఐకి ఈ కేసును అప్పగించాలని రాజాసింగ్ అమిత్ షాను కోరారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియామకం



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై30 :** తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ నియమించింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు.

వివరాలు 2లో



# పోడుభూమి నా తండ్రికి చట్టం కల్పించిన హక్కు: మంత్రి సీతక్క

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం శాసనసభలో చర్చసందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తండ్రికి పోడు భూముల పట్టా ఇచ్చామన్నారు. పోడుభూముల పంపిణీలో గత ప్రభుత్వం అందరికీ న్యాయం చేసిందన్నారు. మంత్రి సీతక్క తండ్రికి సైతం తమ ప్రభుత్వమే పోడు భూమల పట్టాలు ఇచ్చిందన్నారు. గిరి వికాస్ పథకం కింద అన్ని ఎస్టీ కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చామని తెలిపారు. విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, గిరిజనుల కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు ఏం చేయలేదన్నట్లుగా ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల కోసం 2006లో పోడుభూముల చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా అనేక గిరిజనులకు లబ్ధి చేకురిందని తెలిపారు. పది ఎకరాల వరకూ గిరిజనులకు హక్కు వుందని , ఏది దానంగానో ,ఊరికనో రాదన్నారు.తాను ఎమ్మెల్యేకాకుముందు నుంచే ఆడవిని ఆధారంగా చేసుకుని జీవనం సాగించే కుటంబాలు తమవి అని తెలిపారు. నుంచే పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ఎస్టీలకు ఏం చేయలేదని, గులాబీ పార్టీ పదేళ్ల పాలనలో ఎంతమంది ఎస్టీలకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. పదేపదే తన తల్లిదండ్రలకు భూమి ఇచ్చామంటున్నారని, తన తల్లిదండ్రులకు చట్టప్రకారమే పోడుభూముల హక్కు వచ్చిందని స్పష్టం చేశారు. తమవి అడవిని



ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలని, ఆ భూమిపై సంప్రదాయంగా వచ్చిన హక్కు అది అని సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమి కాదని తేల్చి చెప్పారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు రైతుబంధు పథకం కింద నిధులు ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

## సొంత గూటికి చేరిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్....



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** కాంగ్రెస్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి షాక్ ఇచ్చారు. తిరిగి బీఆర్ఎస్ గూటివైపే ఆయన అడుగులు పడుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో కేటీఆర్‌తో సమావేశమయ్యారు కృష్ణమోహన్ రెడ్డి. ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిన కృష్ణ మోహన్ ఇప్పుడు దాన్ని ఖండిస్తున్నారు. తాను ఇప్పటికే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని..కాంగ్రెస్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి షాక్ ఇచ్చారు. తిరిగి బీఆర్ఎస్ గూటివైపే ఆయన అడుగులు పడుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో కేటీఆర్‌తో సమావేశమయ్యారు కృష్ణమోహన్ రెడ్డి. ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిన కృష్ణ మోహన్ ఇప్పుడు దాన్ని ఖండిస్తున్నారు. తాను ఇప్పటికే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీ మారలేదని స్పష్టం చేస్తున్నారు. తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని, ఆరోజు తన మెడలో ఉన్నది దేవుడి గుడికి సంబంధించిన కండువా అని కొత్త వాదన వినిపించారు. త్వరలోనే తాను కేసీఆర్‌ను కూడా కలుస్తానని చెప్తున్నారు. పార్టీ మారిన కృష్ణమోహన్‌రెడ్డి ఎందుకు యూటర్న్ తీసుకున్నారు.. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులతో ఆయన వర్గం కలుపుకుని వెళ్లడంలో ఏమైనా ఇబ్బంది వచ్చిందా.. మరేదైనా కారణమా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులే: పొన్నం ప్రభాకర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** శాంతి భద్రతల విషయంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో ఆయన మాట్లాడుతూ విపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష నాయ కులు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞ ప్తి చేశారు. కాంగ్రెస్ 70వ దశకంలోనే నవోదయ పాఠశాలలు, గురుకులాలను ప్రారంభించిందని తెలిపారు. వాటిల్లో చదివిన వారు చాలామంది ఉన్నతస్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. జీవచ్ఛవంలా ఉన్న ఆర్టీసీని తాము ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. ఆర్టీసీ చక్రం నడవదని గతంలో చెప్పిన బీఆర్ఎ స్ ఇప్పుడు అదే సంస్థపై మొసలి కన్నీరు కారుస్తోందని విమ ర్శించారు. ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమకారులే అన్నారు. వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

ఆగస్టులోగా మూడో విడత రుణమాఫీ అవుతుందని చెప్పారు. జిల్లాల వారీగా రుణమాఫీ వివరాలను ఆయన ప్రకటించారు. మంత్రులు ఉత్తమ కుమార్, రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. **జిల్లాల వారీగా...** జిల్లాల వారీగా చూస్తే... నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు , నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఖమ్మం జిల్లాలో 33వేల 942రైతులకు 262 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు, మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు జమ చేసింది. కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు, నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద ప్రభుత్వం జమ చేసింది.



## సమావేశాలకు సహకరిస్తాం..వచ్చే సెషన్‌ను 20 రోజులు నిర్వహించాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా రోజుకు 2 లేదా 3 పద్దులపై చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నట్లు చెప్పారు.ఈ సమావేశాలు అయిపోయాయని కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలన్నారు. తమ వైపు నుంచి తప్పకుండా సహకారం ఉంటుందన్నారు.

# త్వరలో రేషన్ కార్డులు జారీ

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కేబినెట్ భేటీలో విధివిధానాలు ఖారారు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వనున్నట్లు వివరించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500 సిలిండర్ ఇస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ రేషన్ కార్డుపై అడిగిన ప్రశ్నకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారు. మంగళవారం పౌరసరఫరాలశాఖ పద్దులపై వాడివేడి చర్చలు జరిగాయి. **రేషన్ కార్డులపై గంగుల...** కెసిఆర్ చర్యలతో రాష్ట్రంలో ధాన్యం గణనీయంగా పెరిగిందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయలేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల కోసం గ్లోబల్ టెండర్లు ఎందుకు పిలవలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సన్నబియ్యం టెండర్లు రద్దు చేశారా? లేదా అని ప్రశ్నలు వేశారు. కొత్త రేషన్ కార్డులు అన్నారు, ఎప్పుడు ఇస్తారని అడిగారు. కరీంనగర్ పర్యాటక ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోస్తే సాగు, తాగునీటి ఇబ్బందులు రావని మాజీ మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. శాసనసభలో సోమవారం నుంచి గరంగరం చర్చలు జరుగుతున్నాయి.

## సిఎం రేవంత్ అపాయింట్‌మెంట్ ఇస్తే మాట్లాడడానికి రెడీ:తమ్మారెడ్డి భరద్వాజ

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చుతామని గతంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము సిఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించామని రెండు, మూడుసార్లు అపాయింట్‌మెంట్ కోసం అడిగామని కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. సిఎం రేవంత్ అపాయింట్‌మెంట్ ఇస్తే వెళ్లి మాట్లాడటానికి రెడీగా ఉన్నామని ఆయన తెలిపారు. గద్దర్ గొప్ప వ్యక్తి ఆయన పేరుమీద అవార్డులు తీసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం లేదని ఆయన ప్రకటించారు.కాగా, అంతకుముందు గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ స్పందన లేకపోవడంపై సిఎం రేవంత్ రెడ్డి అసంతృప్తికి లోనయ్యారు. సోమవారం సాయంత్రం సినారె జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమపై తొలిసారి అసంతృప్తి వెళ్లగక్కారు. ఈ ఏడాది జనవరిలో నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మారుస్తామని ఆయన ప్రకటించారు. గద్దర్ అవార్డుల కార్యక్రమాన్ని ఎలా అమలు చేయాలన్న దానిపై అభిప్రాయాలు, సూచనలు అందించాలని మరోసారి పరిశ్రమ పెద్దలకు సూచనలు చేశారు.

## బిఆర్ఎస్ బాటలో కాంగ్రెస్:ఏలేటి మహేశ్వర రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకే బిఆర్ఎస్ అక్కడ కూర్చొందని, ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ నడవటం బాధాకరమని బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ రుణ మాఫీ కి 30 వేల కోట్లకు పైగా బడ్జెట్ అవసరమని, కాని అంత బడ్జెట్ రుణమాఫీకి కేటాయించలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది రైతులు తెలంగాణలో ఉన్నారని, కాని ఇందులో కోత విధించినట్లు తెలుస్తోందన్నారు. ఏ ప్రాతిపాదికన రైతులను ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు. వరంగల్ సభలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని ఒప్పుకున్నారని, మెలికలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఏడాది రైతు బంధు పడలేదని, సీజన్ రైతు బంధు విడుదల చేయాలని కోరారు. రైతు బందుకు , రైతు భరోసా కు వేర్వేరు నిధులు కేటాయించాలన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీ లో చర్చ పెడతామని ముఖ్యమంత్రి చెప్పారని, చర్చ ఎప్పుడు పెడతారో చెప్పాలని కోరారు. కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేరని, తెలంగాణలో దాదాపు 15 లక్షల కౌలు రైతు లు ఉన్నారని, వారు మీరిచ్చిన హామీతో మీకు ఓటేశారని మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

(మొదటి పేజీ తరువాయి)

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది.

# వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

### - అన్ని రాయితీలు వారికి ఇవ్వాలి: కూనంనేని



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌కు రైస్ మిల్లర్లు రూ.53 వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. ఈ అంకెల గారడీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఉత్తరతెలంగాణ మీద కూడా చూపాలని డిమాండ్ చేశారు. వార్ధా లేదా తుమ్మిడిహట్టీ వద్ద ప్రాజెక్టును నిర్మించవచ్చని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తుందని చెప్పారు. అవసరమైతే 8 మంది భాజపా ఎమ్మెల్యేలంతా వచ్చి ఒప్పిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కక్ష కట్టారని, జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో మహారాష్ట్రలో కలపాలని హరీశ్‌బాబు డిమాండ్ చేశారు.

# వణుకుతున్న గిరిజన పల్లెలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై30:** పోలీస్ బలగాలు అడవిని జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని అడవులను పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఓవైపు మావోయిస్టుల వారోత్సవాలు మరోవైపు పోలీసుల కూంబింగ్ కొనసాగుతుంది. తెలంగాణ సరిహద్దు గ్రామాలతో పాటు అడవులను పోలీసులు గాలిస్తున్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు కూంబింగ్ ను కట్టుదిట్టం చేశారు. జూలై 28వ తేదీ నుండి ఆగష్టు 3 వ తేదీ వరకు అమరవీరుల వారోత్సవాలు జరగనున్నాయి. మావోయిస్టు పార్టీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. మావోయిస్టులకు పట్టున్న తెలంగాణ సరిహద్దు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర అడవుల్లో రెడీమేడ్ స్తూపాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతేకాకుండా అమరవీరుల వారోత్స కార్యక్రమాలైన సమావేశాలకు గిరిజనులను ఆహ్వానిస్తారు.ఈ నేపథ్యంలో పోలీస్ బలగాలు అప్రమత్తమై అడవులను, అటవీ గ్రామాలను జల్లెడ పడుతున్నారు. గిరిజన గ్రామాలు, గుడాల ప్రజల పై పోలీస్ లు డేగ కన్ను వేశారు. వారి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలపై నిఘా పెంచారు. మావోయిస్టు సానుభూతి పరులకు పోలీసులు తీవ్ర హెచ్చరికలను జారీ చేశారు. మావోయిస్టుల అమరవీరుల వ్వారోత్సవాలను భగ్నం చేయడానికి ప్రత్యేక వ్యూహంతో పోలీస్ బలగాలు వ్యవహరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగార్ పేరుతో చేపట్టిన ఆపరేషన్ లో మావోయిస్టు చరిత్రలో ఈ ఏడాది జరిగిన నష్టం ఎప్పుడు జరగలేదు. గడిచిన ఏడు నెలల్లో సుమారు రెండు వందల మంది మావోయిస్టులు ఛత్తీస్ ఘడ్, మహరాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో మృతి చెందడం జరిగింది. ఓవైపు వారోత్సవాలు. మరో వైపు వర్షాకాలం మావోయిస్టులకు కలిసి రానుండడంతో పోలీస్ లపై ప్రతీకార దాడులకు దిగే అవకాశం ఉండడంతో పోలీస్‌లు అప్రమత్తమయ్యారు.మావోయిస్టులు తెలంగాణ ప్రాంతంలోకి వచ్చే అవకాశం ఉందనే నిఘా వర్గాల హెచ్చరికలతో ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో పోలీస్ కూంబింగ్ చేస్తున్నారు. వారం రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా సరిహద్దుల్లోని గుండాల మండలం దామరతోగు అడవుల్లో కూంబింగ్‌కు వెళ్లిన స్పెషల్ పార్టీ పోలీసులకు మావోయిస్టు లకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో దళ సభ్యుడు నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందారు. దీంతో పోలీస్ లు అప్రమత్తమయ్యారు. మావోయిస్టుల అమరుల వారోత్సవాలు.. మరోవైపు పోలీస్ బలగాలు అడవులను జల్లెడ పడుతున్న నేపథ్యంలో ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో ఏ సమయంలో ఏం జరుగుతుందనే టెన్షన్ వాతావరణం నెలకొంది.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజె ధ్యేయం

**- త్వరలో జర్నలిస్టులకు తీపి కబురు**
**- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం యూనియన్ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మియాపూర్ హోటల్ అశోక గ్రాండ్ లో నూతన రాష్ట్ర కమిటీకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు శేరిలింగంపల్లి యూనియన్ జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని,కోశాధికారి వెంకట్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య




సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జాతీయ కౌన్సిల్ మెంబర్ సలీం మాట్లాడుతూ జర్నలిస్టులో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని, జర్నలిజం అనేది కొంతమంది వ్యక్తులకు వ్యాపార రంగంగా చూస్తున్నారని ఆయన తెలిపారు.

కానీ జర్నలిజంలో అనేక సంవత్సరాలు పనిచేస్తూ కుటుంబంలో అటు సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలుగా నేడు జర్నలిస్టులకు గుర్తింపు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నికాసిగా పనిచేసే జర్నలిస్టు నిరంతరం అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు రాజకీయం అన్ని వర్గాల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. జర్నలిజం కోసం పనిచేసిన ఎంతోమంది సీనియర్ పాత్రికేయులు అనేక భౌతిక విదారులకు గురై మరణించిన సంఘటన కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజలకు వాస్తవాలను వెల్లడించడం కోసం అనునిత్యం కుటుంబానికి దూరమై ప్రజల మధ్య ఉండే వ్యక్తి కేవలం జర్నలిస్టు మాత్రమే అని ఆయన తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇచ్చిన మాటను ఏ ఒక్కటే నెరవేర్చలేదని అందుకు జర్నలిస్టులు కూడా నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆ పోరాటంలో టీయూడబ్ల్యూజే ఎప్పుడు జర్నలిస్టు సమస్యల కోసం ముందుండి పోరాడిందని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుడం కోసం శాంతియుత మార్గంలో ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే ఏకైక మార్గమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా,ప్రధాన కార్యదర్శి వై అశోక్ , రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,శంకర్ శిగా, బాల రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిషన్,సత్యనారాయణ,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ రావు,నాగవేందర్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్,కార్యవర్గ సభ్యులు దారుగుపల్లి సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్ట్ నాయకులు కొండా విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి,మాధవ రెడ్డి,ప్రణయ్ ముదిరాజ్,అశోక్ యాదవ్,వరుణ్,డి శ్రీనివాస్,సాద నరేష్, ప్రవీణ్,గోవర్ధన్ రెడ్డి, నాగేష్,శంకర్,యాసిన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సినీ ఇండస్ట్రీపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో గద్దర్ అవార్డుల అంశం మరోసారి హాట్ టాపిక్ అయింది. గద్దర్ అవార్డులు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనా సినీ పరిశ్రమ ఆసక్తి చూపించలేదని సిఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడంతో మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని, సినిమా అవార్డులను పునరుద్ధరిస్తూ సినీపరిశ్రమలోని ప్రతిభావంతులకు, ప్రజా కళాకారుడు గద్దర్ పేరు మీదుగా ప్రతియేటా 'గద్దర్ అవారడ్స్' తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించిన తరువాత, తెలుగు పరిశ్రమ తరపున, ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లేలా బాధ్యత తీసుకోవాలని కోరారు.

# మంథనిలో వైభవంగా బాబా తాజుద్దీన్ ఉరుసు గంధం మహోత్సవ కార్యక్రమం

**తెలంగాణ వీణ/మంథని:** మంథని ప్రాంతంలో మంగళవారం రోజున శ్రీ సయ్యద్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ రహమతుల్లా ఆలే నాగపూర్ వారి 102 వ ఉరుసు గంధం మహోత్సవాన్ని మంథని బాబా తాజుద్దీన్ సేవాసమితి ఆధ్వర్యంలోమంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గౌస్ పాక్ చిల్లా షరఫ్ (పీరిల్ల జెండా) లైన్ గడ్డలో గంధం చాదర్ ఫాతిహా నిర్వహించి ఊరేగింపుగా గాంధీ చౌక్ లోని సభాస్థలికి చేరుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గాంధీ చౌక్ నుండి బస్సు డిపో వరకు గంధం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథులుగా సూపి ఎస్ఎం ఇబ్రహీం హుసేని, మంచిర్యాల్, మరియు హఫీజ్ ఖరి హజ్రత్, మౌలానా అల్లం సహాబ్ ఖతిబ్, పోల ఇమామ్ జామా మసీద్, మంథని సూఫీ,రహీం సాబ్ చెన్నూర్ లు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మంథని బాబా తాజుద్దీన్ సేవాసమితి ఫౌండర్ ఎస్ఎం హజార్ అలీ, అధ్యక్షుడు బి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఖజా మైనుద్దీన్, ఎం శ్రీనివాస్, కార్యదర్శులు ఎండి జాకీర్, బి మహేందర్, సంయుక్త కార్యదర్శులు టి లక్ష్మణ్, ఎస్ డి అస్లం, కోశాధికారులు ఆర్ శ్రీకాంత్, ఎం గంధం ఇన్చార్జి మహమ్మద్ గౌస్, షాకీర్, నియాజ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకి కౌన్సిలింగ్ నిర్వహించిన మంథని సీఐ

**-ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి**
**-మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొల్లపల్లి రాజు**



**తెలంగాణ వీణ/మంథని :** మంథని ప్రాంత పోలీస్ స్టేషన్ పరిధి కొత్తగా విధుల్లో చేరిన సీఐ బొల్లపల్లి రాజు అధ్యక్షతన మంథని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకి పలు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలుగుతూ మీకు కేటాయించిన అడ్డాలలో ఆటోలను నిలుపుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రయాణికులకి మీ పట్ల ఒక నమ్మకం బాధ్యత కలిగే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. సమాజంలో అవాంఛనీయ ప్రమాద సంఘ విద్రోహ చర్యలు జరగకుండా సామాజిక సేవలో మీ వంతుగ బాధ్యతగ వ్యవహరించి పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో యూనియన్ అధ్యక్షులు అన్ని అడ్డాల డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది..

# అసెంబ్లీ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ సమస్యలపై ప్రసంగించిన ఎమ్మెల్యే సంజయ్



**తెలంగాణ వీణ/కోరుట్ల, జులై 30:**సోమవారం రాత్రి 12 గంటలకు అసెంబ్లీ సెషన్ లో రాష్ట్ర వైద్య శాఖ బడ్జెట్ మరియు కోరుట్ల నియోజకవర్గ పలు సమస్యలపై ఉద్దేశించి అసెంబ్లీలో ప్రసంగించిన.కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు డా.సంజయ్ కోరుట్ల పట్టణంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్థాపించిన డయాగ్నోసిస్ సెంటర్ లో అడగగానే బెడ్ల సంఖ్య పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.మెట్ పల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి శిథిల వ్యవస్థలో ఉండి మొన్న కురిసిన వర్షానికి పై పెచ్చులు ఊడిపడిన సందర్భాలు ఉన్నాయి అని ప్రజలు ఇలాంటి ఇబ్బందులకు గురి కాకుండా దయచేసి బిఆర్ఎస్ ప్రభుత్వం లో నూతన ఆసుపత్రి నిర్మాణం భవనం ప్రారంభించగా నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం నిర్మాణం మధ్యలో ఉందని భవనానికి కోటి రూపాయలు మంజూరు చేయాలని నూతన ఆసుపత్రి భావన నిర్మాణం పూర్తి అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు.

# పెద్దపూర్ పాఠశాలలో మరణించిన రాజారాపు ఘనదీత్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- వారి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలి**
**- జేడి.సుమన్,అధ్యక్షులు, జనహితం స్వచ్ఛంద సంస్థ**



**తెలంగాణ వీణ/కోరుట్ల, జులై 30:**ఇటీవల పెద్దపూరు పాఠశాలలో చనిపోయిన రాజారపు ఘనదీత్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబానికి వెంటనే 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జె.డి సుమన్ తెలిపారు.గురుకులంలో సీటు వచ్చింది అంటే తమ కొడుకు ప్రయోజకుడు అవుతాడని ఎన్నో ఆశలతో కలలు కన్న తల్లిదండ్రులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నప్పటి నుండి చురుగ్గా ఉంటూ,చదువులో రాణిస్తున్న కొడుకు ఆకస్మాత్తుగా చనిపోవడం చూసి తల్లితండ్రులు తట్టుకోలేక పోతున్నారనీ ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని,ఆ కుటుంబానికి భరోసాగా ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై30:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద గౌడ్ దాఖలు చేసిన పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొంది.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్‌లపై అనర్హత వేటువేయాలని పిటిషన్లు కోరారు. అనర్హత వేటువేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. పిటిషనర్ల తరఫున గండ్ర మోహనరావు వాదనలు వినిపించారు.స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కోర్టుకు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను గండ్ర ప్రస్తావించారు. కోర్టు విచారణను ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా వేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది.. కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. దాంతో ముగ్గురు ఎమ్మెల్యేలపై అర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనర్హత విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంపై హైకోర్టును ఆశ్రయించారు.



# పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**- ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో పెన్షనర్స్ మౌన దీక్ష..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. పెన్షన్ పై ఆధారపడి బతుకుతున్నామని ఈ వయసులో అనారోగ్యలతో బాధపడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం బాధ కలిగిస్తుందని పేర్కొంది. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమస్యల సాధన కొరకై ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో పెన్షనర్స్ మౌన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 2 లక్షల 80 వేల మంది పెన్షనర్లు పెన్షన్ పై ఆధారపడి బతుకుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింపచేయాలని, ప్రతి జిల్లాలో కనీసం రెండు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటుచేసి డాక్టర్లు మందులు పరీక్ష సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐ ఆర్ 5%ను కనీసం 20% పెంచి పిఆర్సి రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మౌన దీక్షలో జనరల్ సెక్రటరీ శుభాకర్ రావు,సుధాకర్,పూర్ణచందర్, సత్యనారాయణ తోపాటు పెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి**



**తెలంగాణ వీణ/కోరుట్ల, జులై 30:** శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా కాలువ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకో వాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కింద ఆయకట్టు రైతులు వానా కాలం వరి పంట సాగు నిమిత్తం నార్లు పోసి 15 రోజుల నుండి 25 రోజులు కాల వ్యవధి కావస్తోందనీ, కెనాల్ నీటిని విడుదల చేయక పోవడంతో నాట్లు వేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వరి నార్లు ముదిరిపోతాయనే కార ణంతో అయోమయ పరిస్థితులతో ఆందోళనకు గురవుతున్నారనీ పేర్కొన్నారు. కావున రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకోని పోలాల్లో వరి నార్లు వేసుకు నేందుకు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకో వాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
జనరల్
బుధవారం 31 జూలై 2024

# శాసన సభ సమావేశంలో వ్యవసాయ శాఖ,దేవాదాయ శాఖ పద్దుల పై,ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి,తాగు, సాగునీటి పై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడారు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** దేవాదాయ శాఖ పద్దు పై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవుడి భూములకు గతంలో పాస్ బుక్ లో ఉండేవి అని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత దేవుడు ఫోటో లేకుండా దేవాదాయ భూములు అన్యక్రాంతం అయ్యాయని పేర్కొన్నారు.యాదాద్రి లో 1958 వ సంవత్సరం నాటికి 125 సత్రాలు ఉండేవని ఇప్పుడు అక్కడ సత్రాలు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. యదగిరిగుట్టలో అందుబాటులో ఉన్నటువంటి భూమిలో 1000 గదులతో సత్రం నిర్మించాలని దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని కోరారు..యాదగిరిగుట్టను 18 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పిన వసతులు లేవని తెలిపారు. వై టి డి ఏ ద్వారా ఎంతో మంది రైతుల భూములు సేకరించిన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్యం పథకం కింద 6271 మందికి నెలకు 10వేల రూపాయల చొప్పున ఇస్తున్నారని దీనిని 12వేలకు పెంచాలని కోరారు.అదేవిధంగా 7రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అర్చక పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు.దీంతోపాటు కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయంలో సాంప్రదాయంగా గొల్ల కురుమలకు చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇదే సందర్భంగా ఆలేరు నియోజకవర్గలో తాగు సాగు నీటి గురించి బీర్ల ఐలయ్య సమావేశంలో మాట్లాడారు.తపాసుపల్లి ప్రాజెక్టు ద్వారా ఆలేరు నియోజకవర్గానికి నీరు వచ్చే సందర్భంలో హరీష్ రావు అప్పటి తన అధికార బలంతో ఆ నీటిని సిద్ధిపేటకు మళ్లించుకుని వెళ్లాడని తెలిపారు. తపాసుపల్లి ప్రాజెక్టు నుండి రాజపేటకు కేవలం 29 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాల్వల నిర్మాణం పూర్తి చేసి ఉంటే గ్రావిటీ ద్వారా రాజపేట మండలంలోని కొన్ని ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. అదేవిధంగా నవాబ్ పేట రిజర్వాయర్ నుండి గుండాల వరకు కాలువల ద్వారా నీరు అందించే సమయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నీటిని తరలించడం వల్ల ఆలేరు నియోజకవర్గ రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా గంధమల్లను మొదటగా 9 టీఎంసీలు తర్వాత నాలుగు టీఎంసీలు అని ప్రతిపాదనలు మారుస్తూ కనీసం గంధమల్ల చెరువులో తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు.గంధ మల్ల చెరువును పెద్దదిగా చేసి అభివృద్ధి చేస్తే నియోజకవర్గంతో పాటు 10 మండలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. దయచేసి తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి నీటిని అందించాలని గంధమల్ల ప్రాజెక్టు నిర్మించాలని, నవాబుపేట రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గనికి నీరు అందిచాలని ఆయా సంబంధిత మంత్రులను కోరారు.అదేవిధంగా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి పేరుతో వైటిడిఏ నిర్మాణం కింద యాదగిరిగుట్టలో ఎస్సీ



ఎస్టీ మరియు పేదల భూమిని లాక్కొని ఇంతవరకు పారితోషికం చెల్లించకుండా రైతులను ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు.ఆ భూములకు పిఓపి లో పెట్టడం ద్వారా అమ్మడానికి కొనుగోలు చేయడానికి లేకుండా చేస్తున్నారన్నారు. తక్షణమే వారికి నష్టపరిహారం అందించి లేదా తిరిగి వారి భూములు వాళ్లకి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా యాదగిరిగుట్ట ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను విద్యాసంవత్సరకాలన్నీ దృష్టిలో పెట్టుకొని వారి బదిలీలు నిలిపివేయాలని మంత్రిగారిని కోరారు.ఆలేరు మండలం ఆలేరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని సంబంధిత మంత్రిని కోరారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

**తెలంగాణ వీణ, హైదారాబాద్:** తెలంగాణా లోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని,రాష్ట్ర ఉపాధ్యాయ ప్లానింగ్ కమిటీ ఛైర్మెన్ చిన్నారెడ్డి.జే ఏ సి రాష్ట్ర అద్యక్షులు లక్ష్మయ్య తెలిపారు.మంగళ వారం ఇంద్రా పార్క్ లో జే ఏ సి తలపెట్టిన ఉపాధ్యాయుల మౌన దీక్షకు ముఖ్య అతిది గా హాజరై ప్రసంగించారు.గత ముప్పై సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని,జీ వో 29 ఇంక్రిమెంట్లు ఇస్తూ బెన్ఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ మౌన దీక్షకు హాజరవుతున్న పదవీ విరమణ పొంది న ఉపాధ్యాయులను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత ప్రభుత్వ హయంలో కే సి ఆర్ ఇస్తాన న్న హామీలు ఏమయ్యాయి,ఉపాధ్యాయులకు తీరని అన్యాయమే జరిగిందన్నారు.మెదక్ జిల్లా 398 పెన్షనర్ కన్వీనర్ కోడూరి నరసింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామన్నారు. వివిధ జిల్లాల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.


## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**బోనాల వేడుకల్లో..బండి రమేష్**



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** బోనాల ఉత్సవాల కూకట్ పల్లి లో మంగళవారం, కూకట్పల్లి డివిజన్ ఏ వి బి పురంలో లో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలో, తలపులమ్మ తల్లి, పాతపట్నం వేలవేణి దుర్గమ్మ అమ్మవార్ల బోనాలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి హజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, రమేష్ ఆకాంక్షించారు, బస్తీలోని మహిళలు మేల తాళాలతో, బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, చందర్ రావు, ప్రవీణ్ కుమార్, రంగస్వామి, కొడుకు అప్పారావు, కిరణ్ ,పాపారావు, జీవరత్నం, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని సుమారు 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న కూకట్ పల్లి పోలీసులు,ఈ ఘటన పై కూకట్ పల్లి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి, మూసాపేట్ ప్రాంతంలో గంజాయి సేవిస్తూ, అమ్ముతున్నట్టు గా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు, కూకట్ పల్లి ఏ సి పి శ్రీనివాస రావు, సి ఐ ముత్తు ఆదేశాల మేరకు, డి ఐ వెంకటేశం ఆధ్వర్యంలో, ఎస్సై ఇంద్రసేనా రెడ్డి మరియు సిబ్బందితో కలిసి, మూసపేట్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న పాడుబడ్డ బిల్డింగ్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో గంజాయి సేవిస్తుండగా, దాడులు చేసి, గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులు, ఏ 1 కూకట్ పల్లి మైత్రి నగర్ కు చెందిన 25 సంవత్సరాల లింగా రెడ్డి, ఏ 2 జగద్గిరిగుట్ట కు చెందిన 25 ఏళ్ళ మహేందర్ , ఏ 3 జగద్గిరిగుట్ట కు చెందిన 22 ఏళ్ళ కొమ్ము రాకేష్ లను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుండి 12 చిన్న పాకెట్ లలో ఉన్న, సుమారు 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్టుగా తెలిపిన పోలీసులు,

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ప్రభుత్వం అదే దారిలో కాంగ్రెస్ వెళ్తుందని బీజేపీ నాయకులు వినోద్ కుమార్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులే అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం రూ. కోట్లాది నిధులను మంజూరు చేస్తుందని అనేక పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో నిధులు వస్తున్న అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ తమ నిధులను చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి జరగాలని కోరారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తెలంగాణ వీణ/వరంగల్, జూలై 30:**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని.. వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సత్య శారదా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని.. ఎకడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్‌బాల్స్ వేయాలని, దోమలు వ్యా ప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగీ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి, నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి గ్రామాల్లో రోజువారీగా నిర్వహించే పనులను విధిగా చేయించాలని.. తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యంపై ప్రతిరోజూ నివేదికలు పం పించాలని డీపీవోకు కలెక్టర్ సూచించారు. అధికారులు గ్రామాల వారీగా సందర్శించాలన్నారు.స్వయం సహాయక మహిళ సంఘాల ద్వారా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు నివారణ చర్యలపై చైతన్యం కల్పించాలని డిఆర్డీఓ ను సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిఎంహెచ్ ఓ డాక్టర్ వేంకట రమణ, డీఈఓ వాసంతి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి, జిల్లా గిరిజన సంక్షేమ, మైనారిటీ శాఖ అధికారి సౌజన్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్ప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## హోంమంత్రి పదవి ఇస్తే.. కాంగ్రెస్‌లో చేరుతా

**● బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై 30:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అంటూ ..హోంమంత్రి పదవి ఇస్తూ చేరుతాను అంటూ బహిరంగంగానే ప్రకటించారు. అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి మల్లారెడ్డి మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. ఎప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఏనాడూ ఆయన ఈ వార్తలను ఖండించిన దాఖలాలు కూడా లేవు. పార్టీ మారే అంశంపై బహిరంగంగానే ప్రకటించేశారు. తనకు హోంమంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు మల్లారెడ్డి ప్రకటించారు. మరి ఇందుకు సీఎం అంగీకరిస్తారా? అని కూడా మల్లారెడ్డి సందేహం వ్యక్తం చేశారు. వందశాతం సీఎం తనను రానివ్వడని కూడా అన్నారు. తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే మధ్యవర్తిత్వం చేయాలని జర్నలిస్టులను సైతం కోరారు. హోంమంత్రి పదవి ఇచ్చేటట్లు సీఎంతో మాట్లాడాలని జర్నలిస్టులను మల్లారెడ్డి కోరారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి గెలిస్తే తన ప్లేస్ వేరే లెవెల్‌లో ఉంటుండేనని అన్నారు. తాము మూడోసారి గెలిస్తే ఖచ్చితంగా హోంమంత్రి అవుతుండేనని అన్నారు.'బీఆర్ఎస్ మూడోసారి గెలిస్తే.. రాష్ట్ర హోంమంత్రి అవుతుండే. సంవత్సరానికి నాలుగు సినిమాలు తీసేవాడిని. కొత్త శాటిలైట్ ఛానెల్ పెట్టేవాడిని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హోంమంత్రి పదవి సీఎం దగ్గర ఉంది. శాసనసభలో నన్ను ఎవరూ టచ్ చేయడం లేదు. నన్ను టచ్ చేస్తే ఒక్కొక్కరి సంగతి చెప్తాను. అప్పటి దాకా నా నోటికి తాళం వేసుకుని ఉంటాను. నా ఇంట్లో ఇన్‌కమ్ ట్యాక్స్ తనిఖీలు చేసిన అధికారులే షాక్ అయ్యారు. ఒక్క రూపాయి కూడా ఐటీ వాళ్లకు దొరకలేదు. డబ్బులు ఏమయ్యాయి అని నోరెళ్లబెట్టారు. ఇండియాలో మల్లారెడ్డి ఒక్కడే ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారిపై ఎఫ్ఐఆర్ చేయించింది. ఒక అధికారిపై కేసు పెట్టాలంటే దమ్ము ఉండాలి.' అని చెప్పారు మల్లారెడ్డి.

## తెలంగాణ గవర్నర్‌గా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న జిష్ణుదేవ్ వర్మ..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై 30:** తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.



# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలి

**- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి సర్కిల్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, ప్రగతి నగర్ రోడ్డుపై ఏర్పడిన, మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను మరియు ట్రాఫిక్ మళ్లింపు విధివిధానాలపై ,కే పి హెచ్ బీ ట్రాఫిక్ సీఐ వెంకట్ అలాగే జలమండలి అధికారులతో, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన మరమత్తు పనులు పూర్తి చేసి, నీటి సరఫరా కి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఇంకా ఎక్కడైనా లీకేజ్ అయ్యే పరిస్థితి ఉన్న పైప్ లైన్ లను గుర్తించి, లీకేజీ మళ్ళీ సంభవించకుండా వాటిని కూడా సరిచేయాలని సూచించారు. డివిజన్ లో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించిన కార్పొరెటర్ , అదేవిధంగా మరమ్మత్తు పనులకు ప్రజలు సహకరించి పోలీసుల సూచనలు పాటించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. జెఎన్ టియు ప్రధాన



రహదారి నుండి అడ్డగుట్ట, హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్ మీదుగా ప్రగతి నగర్ కు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయని, మంజీర పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ట్రాఫిక్ పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న అడ్డంకులను, రోడ్డుకి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, చుట్టూ ప్రక్కల ఉన్న వాళ్ళు వాహనాలు రోడ్ల పై పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయవద్దు అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



తెలియజేసారు. అదేవిధంగా ప్రతి కాలనీ, బస్తీలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని. మీ మీ కాలనీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనని గాని కార్పోరేటర్ కార్యాలయంలో గాని సంప్రదించాలని తెలియజేసారు. జలమండలి అధికారులు డిజిఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, ఇంజనీరింగ్ అధికారులు డీఈ రమేష్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, నాయకులు పోతుల రాజేందర్ కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, సుబ్బా రావు, కిషోర్ బాబు, భరత్‌లు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలకీ రెగ్యులర్ వీసీలను నియమించాలి

**- యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోస్టర్ విడుదల..**

**తెలంగాణ వీణ/ఓయూ:** విశ్వవిద్యాలయాలకు తక్షణమే వీసీలను నియమించాలి.విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న 82% టీచింగ్, నాన్ – టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేసి, యూనివర్సిటీలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి మెరుగైన హాస్టల్ వసతి కల్పించాలి.యూనివర్సిటీలలో అశాస్త్రీయంగా పెంచిన పీజీ, ఇంజనీరింగ్ కోర్సుల ట్యూషన్ ఫీజు మరియు



ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలి. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. పీహెచ్డీ స్కాలర్స్ కు ఫెలోషిప్స్ తో పాటు అధునాతన లైబ్రరీ, ల్యాబ్స్ సౌకర్యం కల్పించాలి. అన్యాక్రాంతమౌతున్న విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించి, ప్రహరీ గోడను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృథ్వి తేజ, స్టేట్ అల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ శ్రీహరి , కమల్ సురేష్, రాజు , నాయకులు కోటి , దృహాన్, రేవంత్ , సాయి,రవికాంత్ , శివ ప్రసాద్, చిరంజీవి ,గణేష్ ,రోహిత్ తదితరులు పాల్గొన్నారు .

# నేడు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి భూర మల్లేశం నామినేషన్

**తెలంగాణా వీణ/హైదారాబాద్:** పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి సిద్దిపేట కు చెందిన భుర మల్లేష్ నామినేషన్ వేయనున్నారు.ఎల్.బీ నగర్ లోని కర్ణాటక గార్డెన్ నుండి ర్యాలీ గా వెళ్లి ఎల్.పీ.టి.మార్కెట్ 4 వ అంతస్తులో బుధవారం 11 గంటలకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వెయ్యి మందికి పైగా పద్మశాలి నాయకులతో వెళ్లి నామినేషన్ వే స్తామని,తమ గెలుపుకు పద్మశాలీలు ముందుండి.ప్రచారం చేస్తున్నారని.అత్యధిక మెజారిటీ సాధిస్తమన్నారు.తాము గెలుపొంద గానే. సంఘం ప్రతిష్ఠిత కొరకు రాష్ట్రంలో అందరినీ కలుపుకొని.సంఘం ఐక్యత సాధించడానికి



ఎంతైన కృషి చేస్తామన్నారు.పద్మశాలి సమస్యలతో పాటు చేనేత ఇతర సమస్యల పట్ల,తీవ్రంగా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని.దాదాపు 40 సంవత్సరాల నుండి,పద్మశాలి భావనలకు నిధులు మంజూరు చేయడం తో సఫలీకృతులయ్యామని,చేనేత.నిలిచి పోయిన త్రిఫ్ట్ ఫండ్ ఫైనరుద్ద రింప జేయడానికి,ప్రభుత్వంతో సాధించుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తామన్నారు.కే సి ఆర్ హయంలో కోకా పేట ప్రభుత్వ స్థలం రెండున్నర ఎకరాల స్థలానికి 5 కోట్లు మంజూరుకు కృషి చేసి సాధించామని,సిద్దిపేట లో కోకా భవనం నిర్మించి,గత 40 సంవత్సరాల నుండి పద్మశాలి కుల భాంధవులకు ఎన లేని సేవలందించినందుకు తమ సేవలు గుర్తించి,పద్మశాలి నాయకులు అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తారని భూర మల్లేశం వివరించారు.

# విద్యార్థులకు బస్‌పాస్‌ల పింపిణీ...

**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాగారం బిజెపి నాయకులు ఆర్టీసీ బస్ పాస్ లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొని విద్యార్థులకు బస్ పాస్ లను అందజేశారు. పాఠశాలలోని 400 మంది విద్యార్థులకు బస్ పాస్ లను అందజేశారు. కార్యక్రమంలో మామిడి జంగారెడ్డి , సూర్యశేఖర్ రెడ్డి, పోతం షెట్టి వెంకటేశ్వర్ రావు, కర్ర వెంకటేశ్వర్ పటేల్, జూపల్లి నరేష్ మలిరెడ్డి, సతీష్ రెడ్డి , గంద్ర కములాకర్, వల్లాల శ్రీనివాస్, సురేందర్ రెడ్డి , వాసిరెడ్డి నాగమల్లేశ్వర్ , బిజెపి మున్సిపల్ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్ , కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు అక్కలా సురేష్, వినయ్ రెడ్డి , రమేశ్, శ్రీకాంత్ , వెంకటచారి, రమణచారి, సురేందర్ గౌడ్ ఆర్టీసీ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది చేనిగచర్ల డిపో మేనేజర్ కవిత, డి వెంకటేష్ , రామరాజు , చక్రపాణి స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వనజరామి రెడ్డి పీఈటీ పాండురంగారెడ్డిలు పాల్గొన్నారు




# కుషాయిగూడ లైన్స్ హాస్పిటల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణవీణ, కాప్రా:** కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ కు చెందిన నవీన్ , పూజిత నేత్ర విద్యాలయ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. వారిద్దరికీ కంటి చూపు లేని కారణంగా విద్యార్థులకు లయన్స్ క్లబ్ , లైన్స్ హాస్పిటల్ ట్రస్ట్ కుషాయిగూడ ఆధ్వర్యంలో రూ. 20 వేల రూపాయల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లయన్స్ క్లబ్, కుషాయిగూడ లయన్స్ ఆసుపత్రి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. నిరుపేదలకు వైద్యసదుపాయాలతో పాటు పలు సేవాకార్యక్రమాలను నిర్వహించడాన్ని కొనియాడారు. మాజీ, కార్పొరేటర్ , లైన్స్ హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి,కుమార స్వామి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవి శంకర్ రాజు, ఎల్లయ్య , కార్యదర్శి పిల్లయి, టిఎస్పిఎస్ కాలనీ అధ్యక్షులు రాములు , ఓట్ల యాదగిరి, సుందర్ రాజులు పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ సత్కారం...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** ఆషాఢమాసం బోనాల జాతర ప్రశాంతవాతావరణంలో జరిగేలా కృషి చేసిన శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయ ఫౌండర్ , కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తో పాటు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా బందోబస్తు చేపట్టిన బోయిన్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. సి.ఐ మాట్లాడుతూ జాతర లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీలను భాగస్వామ్యం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, ప్రేమ్ ముదిరాజ్, జహంగీర్ గౌడ్ ,రామారావు, పుట్టినర్సింహ,శ్రీకాంత్, దుర్గయ్య,నరేందర్ తో పాటు బి జె పి నాయకుడు బి.ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆషాడ మాసం బోనాల సందర్భంగా పలు ప్రాంతాలలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ . అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణ వీణ/కంటోన్మెంట్

# బీసీ డిక్లేరేషన్ అమలు చేయాలని బీజేపీ నిరసన

**- బీజేపీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన**




**తెలంగాణవీణ, కీసర:** కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లేరేషన్ అమలు చేయాలని ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేశం అన్నారు.. మంగళవారం రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి నాగారం మున్సిపల్ నుంచి పార్టీ నేతలు తరలి వెళ్లారు. ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తావని హామీ ఇచ్చి మాట తప్పిందని మండి పడ్డారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశఆరు. బిఅర్ఎస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందనీ, ఆదే తరహాలో కాంగ్రెస్ కూడా బీసీలను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి కలెక్టర్ కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.



తెలంగాణ వీణ
జనరల్
బుధవారం 31 జూలై 2024

# ప్రముఖుల ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

**- రాముని కోసమే జీవితం అంకితం చేసిన గొప్ప రామభక్తుడు**
**- గజ్వేల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు**



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేషి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ రామనామమే ఊపిరిగా రామకోటి నామాన్ని లిఖింపజేస్తూ ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నుండి రాముని సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రామభక్తుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమురవెల్లి సంపత్, నాయకులు నంగునూరి విజయ్, చకిలం సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిద్దేశ్వర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్‌వినతి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ కలిసి డివిజన్ లోని సమస్యల పరిష్కారం కోసం మంగళవారం విన్నతి పత్రం పత్రం అందజేశారు. మల్కాజిగిరి డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు లేక పలు కాలనీలో ,బస్తీలలో, మురికినీరు రోడ్డు మీదకి పొంగుతుందని వెంటనే వాటికి కొత్త పైప్ లైన్ వేయాలని , గీతా నగర్, భగత్ సింగ్ నగర్ సెయింట్ థామస్ స్కూల్ శ్రీకృష్ణ నగర్ ,ఓల్డ్ నేరేడ్మెట్, ఓల్డ్ మల్కాజ్గిరి ప్రాంతాలలో ఈ పనులు చేపట్టాలని, వాటర్ ప్రెజర్ సమస్యలను పరిష్కరించాలని, సఫిల్గూడ సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను వేగవంతం చేయాలని చెరువులోకి మురుగునీరు రాకుండా చూడాలని, జిహెచ్ఎంసి పరిధిలో చెరువులు మురికి నీరు చేరడం వల్ల గుర్రొక్కు పెరిగి దోమలు వృద్ధి చెందుతున్నాయి. మురుగు నీటి ని శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని, వరదలు వచ్చినప్పుడు నగరంలో నాలుగు, ఐదు రోజులు లు రంగు మారిన నీటిని తాగుతున్నారని వాటిని శుద్ధి చేసి ప్రజలు అందించాలని ఎండికి వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎండి అశోక్ రెడ్డి సారుకూలంగా స్పందించి త్వరలో చర్యలు చేపడతామని అశోక్ రెడ్డి హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు.

# బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక...

**- అన్నం బొట్ల రాఘవేంద్ర శర్మ బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి**



**తెలంగాణ వీణ/లాలాపేట్:** బ్రాహ్మణ సేవా వాహిని నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని లాలాపేటలోని శివాంజనేయ స్వామి దేవస్థానము హాలులో జరిగినది. నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు వ్యవస్థాప అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు పాల్గొనడం జరిగినది. బ్రాహ్మణ సేవా వాహిని సంఘం ఏర్పాటు నుంచి ఎంతో కృషిచేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు అనేక సహాయ సహకారాలు అందజేసిన అన్నం బొట్ల రాఘవేంద్ర శర్మ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేశారు. నియామిక పత్రాన్ని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.

# బ్రాహ్మణ సేవ వాహిని రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

**- బ్రాహ్మణ సేవా వాహిని సహాయ కార్యదర్శిగా సందీప్ శర్మ..**



**తెలంగాణ వీణ/లాలాపేట:** బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భువనగిరి సందీప్ శర్మ నియమితులైనారు. ఈ మేరకు ఇటీవల లాలాపేటలో బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ముఖ్యతిధిగా పాల్గొన్నారు. ఈయన సమక్షంలో నూతన రాష్ట్ర కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సందీప్ శర్మను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రఘుకిరణాచార్యులు ప్రకటించారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని సముద్రాల వేణుగాపాల చారి చేతుల మీదుగా సందీప్ శర్మ అందుకున్నారు.

# రైతు రుణమాఫీ హర్షణీయం: కొండల్ రెడ్డి



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:**రెండవ విడత రైతు రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు కొండల్ రెడ్డి గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ యువ నాయకుడు క్యాసారం కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతు రుణమాఫీ హర్షించదగ్గ విషయమని, దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని ఏకకాలంలో రుణమాఫీ సాహసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేశారని, రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా ఉంటారని రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయభేరి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రయాణిస్తున్న బస్సులో మహిళపై అత్యాచారం

**- నోట్లో గుడ్డలు కుక్కి ధారుణం**

**తెలంగాణ వీణ/ఓయూ:** ప్రయాణిస్తున్న ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ అత్యాచారానికి పాల్పడాడ్డు. ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్ పెక్టర్ రాజేందర్ కథనం ప్రకారం. అదిలాబాద్ జిల్లా నిర్మల్ నుంచి ఏపి ప్రకాశంకు వెళ్లుతున్న హరికృష్ణ ట్రావెల్స్లో సోమవారం సాయంత్రం ఓ మహిళ(26) తన 9ఏళ్ల కూతురుతో కలిసి బస్సులో ఎక్కింది. ఆమె ప్రకాశం జిల్లా పాదలికి వెళ్లేందుకు సీట్ నెం.1లో కూర్చుంది. కూతురుతో ఉన్న ఆమెతో డ్రైవర్ కృష్ణ(35) మాటాలు చలిపాడు. రాత్రి పదిన్నర ప్రాంతంలో మెదక్ చేగుంటకు బస్సు చేరుకుంది. బస్సులోని వారు చేగుంటలో డిన్నర్ చేశారు. అప్పుడు కూడా డ్రైవర్ కృష్ణ ఆమెతో మరో సారి మాటలు కలిపాడు. బస్సు ఎక్కిన తరువాత తాను వేసుకున్న పథకం ప్రకారం. ఒకటోనెంబర్ సీటులో ఉన్నవారిని 5,6 నెంబర్ బెర్తు ఖాలీగా ఉన్నాయని అక్కడికి వెళ్లి పడుకోండని నమ్మించాడు. తాను వేసుకున్న పథకం ప్రకారం బస్సులో అందరు నిద్రిస్తుండగా మరో డ్రైవర్ సైదయ్యకు బస్సును డ్రైవ్ చేయమన్నాడు. వెంటనే ఆమె నిద్రిస్తున్న సీట్ల వద్దకు వెళ్లాడు. ఆమె నోట్లో గుడ్డలు కుక్కి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. దీన్ని గమనించిన తోటి ప్రయాణికులు అర్ధరాత్రి వాటిన తరువాత డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. విషయాన్ని గ్రహించిన డ్రైవర్ కృష్ణ మెట్టుగూడ వద్ద బస్సు దిగి పారిపోయాడు. మరో వైపు అప్రమత్తమైన సిటీపోలీసులు ఓ.యూ పోలీసులకు సమాచారాన్ని ఇచ్చారు. వెంటనే స్పందించిన పోలీసులు బస్సును తార్నాక ప్రధాన రోడ్డుపై చేజ్ చేసి అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ సైదయ్యను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం భాదితురాలిని ఆసుపత్రికి తరలించారు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు ముస్సును సీజ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# వెంకన్న హుండీ లెక్కింపు



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను మంగళవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి డి రవికుమార్ సమక్షం లో లెక్కించగా 3,01,083(మూడులక్షల ఒకవెయ్యి ఎనబైమూడు రూపాయలు మాత్రమే) 57రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , మున్సిపల్ ఏ ఈ సత్యాలక్ష్మి, మౌలాలి సెక్టార్ ఎస్ఐ గణేష్, మల్కాజ్ గిరి పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ ఎస్ సత్యనారాయణ , దేవేందర్, ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు , గణేష్(కన్న) భక్తులు, , రత్నమాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, కొండ లలిత,సుధారాణి, జయశ్రీ, రేణుకా, సుబ్బారావు, బుచ్చిబాబు, పరవతవర్ధిని, పద్మజ, కె పద్మ , మీనాక్షి, నారాయణమ్మ, వసంత, ఏ పద్మ, వరలక్ష్మి, స్వరూప,ధనలక్ష్మి మంజుల, తదితర భక్తులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
బుధవారం 31 జూలై 2024
క్రీడలు







## రషీద్ ఖాన్ మరో భారీ రికార్డ్

ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు వెటరన్ బౌలర్ రషీద్ ఖాన్ మరో భారీ రికార్డ్ ను సాధించాడు. తాజాగా ఈ లెగ్ స్పిన్నర్ %ు%-20 క్రికెట్‌లో తన 600 వికెట్లను పూర్తి చేశాడు. 'ది హండ్రెడ్' పోటీలో అతను ఈ ఘనత సాధించాడు. మెన్స్ హండ్రెడ్ టోర్నీలో ట్రెంట్ రాకెట్స్ జట్టు తరపున ఆడిన రషీద్ మాంచెస్టర్ ఒరిజినల్స్ తో జరిగిన మ్యాచ్ లో ఈ ఘనతను నెలకొల్పారు. ఈ మ్యాచ్ లో రషీద్ 2 వికెట్లు పడగొట్టి టి20 ఫార్మాట్‌లో 600 వికెట్లు తీసిన ప్రపంచంలో రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ డ్వేన్ బ్రావో 630 వికెట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. వీరితో పాటు సునీల్ నరైన్ (557), ఇమ్రాన్ తాహిర్ (502) మాత్రమే టీ20 క్రికెట్‌లో 500 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టారు. బ్రావో తన టీ20 కెరీర్‌లో 545 మ్యాచ్‌ల్లో 600 వికెట్లు పూర్తి చేసుకోగా.. రషీద్ 441 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను సాధించాడు. అక్టోబర్ 2015లో జింబాబ్వే క్రికెట్ జట్టుతో రషీద్ తన తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. అతను ఇప్పటివరకు 441 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 18.25 సగటుతో, 6.47 ఎకానమీ రేటుతో 600 వికెట్లు తీసుకున్నాడు. టీ20 క్రికెట్ లో 4 మ్యాచ్ లలో 5 వికెట్లు తీశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 17 పరుగులిచ్చి 6 వికెట్లు తీసుకున్నాడు. రషీద్ తన టి20 అంతర్జాతీయ కెరీర్‌లో 93 మ్యాచ్‌లు ఆడాడు. 14.13 సగటుతో 152 వికెట్లు తీశాడు. ఇంతలో, అతని ఎకానమీ రేటు 6.08. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్ గా నిలిచాడు. ఈ జాబితాలో అతని కంటే ముందు న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సౌథీ మాత్రమే ఉన్నాడు. అతను 126 మ్యాచ్‌లలో 22.38 సగటుతో 164 వికెట్లు తీసుకున్నాడు. రషీద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) కెరీర్ 2017లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (%వా=ఎ%)తో ప్రారంభమైంది. ఐపీఎల్‌లో 121 మ్యాచ్‌ల్లో 21.82 సగటుతో రషీద్ ఎకానమీ రేటు 6.82. తో 149 వికెట్లు సాధించాడు. ఈ కాలంలో అతని అత్యుత్తమ ప్రదర్శన 4/24. లీగ్ లో 150 వికెట్లు తీసిన 12వ బౌలర్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ నుండి ఐపీఎల్ లో కెప్టెన్ అయిన ఏకైక ఆటగాడు.

## స్వాతంత్ర్యానంతరం రెండు పతకాలు సాధించిన మను భాకర్




పారిస్ ఒలింపిక్స్‌లో భారత జోడీ మను భాకర్, సరబ్జోత్ సింగ్ చరిత్ర సృష్టించారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ షూటింగ్ ఈవెంట్‌లో మను, సరబ్జోత్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. కొరియా జోడీని భారత షూటర్లు ఓడించారు. అంతకుముందు ఆదివారం, మను భాకర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న విషయం తెలిసిందే. తాజాగా తన ఖాతాలో మరో పతకం యాడ్ అయ్యింది. ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళా షూటర్‌గా రికార్డ్ సృష్టించిన మను..ఒలింపిక్స్‌లో రెండు పతకాలను గెలుచుకున్న మొదటి క్రీడాకారిణిగా మరో చరిత్ర సృష్టించింది. భారత స్టార్ జోడీ 16-10 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ ఒన్హో, ఓ ఏ జిన్‌పై విజయం సాధించింది. భారతదేశానికి ఇది



చారిత్రాత్మక ఘట్టం. ఇంతకుముందు ఏ షూటర్ షూటింగ్‌లో రెండు పతకాలు సాధించలేదు. కానీ మను అద్భుతాలు చేసింది. ఈ విధంగా, స్వాతంత్ర్యం తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా మను భాకర్ నిలిచింది. బ్రిటీష్‌లో జన్మించిన భారత ఆటగాడు నార్మన్ ప్రిచర్డ్ 1900 ఒలింపిక్స్‌లో 200 మీటర్ల స్ప్రింట్, 200 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకాలు సాధించాడు. అయితే ఆ ఘనత స్వాతంత్ర్యానికి ముందే సాధించబడింది. పతకం సాధించిన అనంతరం సరబ్‌జోత్ సింగ్ మాట్లాడుతూ.. ఇది గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నాడు. మేము సంతోషంగా ఉన్నాము. కానీ ఇది కఠినమైన పోరాటం. మరోవైపు మను కోరిక నెరవేరిందన్నాడు. అతని ఆనందం వెల్లివిరిసింది.

## గెలుపు క్రెడిట్‌ని మిత్రుడికిచ్చిన సరబ్జోత్

జులై 30 .. పారిస్ ఒలింపిక్ లో భారత క్రీడాకారులు చరిత్ర సృష్టించిన రోజు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కాంస్య పతక పోరులో సరబ్జోత్ సింగ్-మను భాకర్ సింగ్ కలిసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటి వరకు రెండు పతకాలు సాధించింది. విశేషమేమిటంటే షూటింగ్‌లో మాత్రమే భారత్‌కు రెండు పతకాలు దక్కాయి. నాల్గవ రోజు, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఈ రోజు (జూలై 30) కాంస్య పతక పోరులో సరబ్‌జోత్ సింగ్, మను భాకర్ కలిసి ఆడారు. ఇది సరబ్‌జోత్‌కు తొలి ఒలింపిక్ పతకం. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా మను భాకర్ నిలిచింది. 22 ఏళ్ల సరబ్జోత్ 30 సెప్టెంబర్ 2001న అంబాలా (హర్యానా)లో జన్మించాడు. తొలిసారిగా ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న సరబ్‌జోత్.. కేవలం 13 ఏళ్ల వయసులో షూటింగ్ ప్రారంభించాడు. సమ్మర్ క్యాంప్ సమయంలో కొంత మంది పిల్లలు ఎయిర్ గన్‌లను తాత్కాలికంగా కాల్చడం సరబ్‌జిత్ చూశాడు. ఆ తర్వాత అతను ఈ క్రీడను కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత షూటింగ్‌లో అతని ప్రయాణం మొదలైంది. ఆ



తర్వాత అంబాలాలోని ఏఆర్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌లో శిక్షణ ప్రారంభించాడు. సరబ్‌జిత్ తన తండ్రి జితేంద్రను తన అతిపెద్ద రోల్ మోడల్‌గా భావిస్తాడు. సరబ్‌జిత్ తన విజయానికి క్రెడిట్ తన స్నేహితుడు ఆదిత్య మల్రాకి ఇచ్చాడు. ఆదిత్య మొదటి రోజు నుంచి తనతో ఉన్నాడని, తన జీవితంలోని ప్రతి దశలో తనకు స్ఫూర్తినిచ్చాడని సరబ్జోత్ చెప్పాడు.

## ముగిసిన మాక్స్‌వెల్-ఆర్సీబీ బంధం!

ఐపీఎల్ మెగా వేలానికి అన్ని ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. నలుగురు నుంచి అయిదుగురు కంటే ఎక్కువ ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అవకాశం లేదని సమాచారం అందడంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. పునాదులతో సహా నూతన జట్టును నిర్మించాలని కొన్ని ఫ్రాంచైజీలు ఆటగాళ్లతో పాటు కోచింగ్ స్టాఫ్‌కు గుడ్‌బై చెబుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ తమ కోచ్ రికీ పాంటింగ్‌తో ఒప్పందానికి ముగింపు పలికింది. త్వరలో కొత్త కోచ్‌ను ప్రకటిస్తామని తెలిపింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ కూడా కోచింగ్ సిబ్బందిని మార్చాలని నిర్ణయించుకుంది. అయితే ఈ నేపథ్యంలో గెల్ మాక్స్‌వెల్ గురించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. మాక్సీ-ఆర్సీబీ బంధం ముగిసిందని జోరుగా ప్రచారం సాగుతోంది. సోషల్ మీడియాలో ఆర్సీబీని మాక్స్‌వెల్ అన్‌ఫాలో కొట్టడంతో ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది. విధ్వంసకర బ్యాటర్ మాక్స్‌వెల్‌ను ఆర్సీబీ 2021 వేలంలో రూ.14.25 కోట్లకు దక్కించుకుంది. ఆ తర్వాత ఏడాది జరిగిన మెగా వేలానికి ముందు రూ.11 కోట్ల ఒప్పందంతో రిటైన్డ్ చేసుకుంది. 2021 సీజన్‌లో 513 పరుగులతో సత్తాచాటిన మాక్సీ ఆ తర్వాత 301, 400 పరుగులతో అంచనాలను అందుకోలేకపోయాడు. ఇక 2024 సీజన్‌లో అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. 10 మ్యాచ్‌ల్లో కేవలం 52 పరుగులే చేశాడు. ఈ నేపథ్యంలో మాక్స్‌వెల్‌పై వేటు వేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మాక్సీ స్థానంలో యువ ఆల్‌రౌండర్ విల్ జాక్స్‌ను జట్టులో కొనసాగించాలని ఆర్సీబీ ఫ్రాంచైజీ భావిస్తుందని రాసుకొచ్చింది. కాగా, ఇటీవల జరిగిన మేజర్ క్రికెట్ లీగ్-2024లో మాక్సీ ఫామ్‌లోకి వచ్చాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే మాక్సీ సోషల్ మీడియాలో అంతకుముందు ఆర్సీబీని ఫాలో అవుతాడా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. కానీ ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేశాడని ప్రచారం సాగుతోంది. మరోవైపు కేఎల్ రాహుల్ ఆర్సీబీలోకి వస్తాడని వార్తలు వస్తున్నాయి. ఈ విషయాలపై స్పష్టత రావాలంటే మరికొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.



## చరిత్ర సృష్టించిన టేబుల్ టెన్నిస్ స్టార్

ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత టేబుల్ టెన్నిస్ స్టార్ మనిక బాత్రా చరిత్ర సృష్టించి దేశం గర్వించేలా చేసింది. 16వ రౌండ్‌కు అంటే ప్రీ-క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రితికా పవాడేపై 4-0తో విజయం సాధించిన ఆమె ఇప్పుడు పతకం సాధించే దిశగా ముందుకు సాగుతోంది. ఆమె తన ఆటతో మాత్రమే కాకుండా స్టైల్‌తో కూడా అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది. మనిక నిజజీవితంలో చాలా స్టైలిష్‌గా ఉంటుంది. దానికి సంబంధించిన రుజువును ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కూడా చూడవచ్చు. వెస్ట్రన్ అయినా, ట్రెడిషనల్ అయినా ప్రతి లుక్ లో ఆమెను చూస్తుంటే అందాల రాణిలా కనిపిస్తుంది. ఆమె అందం ముందు బాలీవుడ్ అందాలు కూడా తేలిపోతాయంటే నమ్మాలి. మైదానంలో తన ఆటతో ప్రజల హృదయాలను గెలుచుకున్నప్పటికీ, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అద్భుతమైనది. ఒలింపిక్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న మొదటి టేబుల్ టెన్నిస్ ప్లేయర్‌గా నిలిచిన మనిక బాత్రా భారత క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకుంది.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం.
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# గద్దర్ అవార్డులపై టాలీవుడ్ మౌన్

## - సిఎం రేవంత్ రెడ్డి అసహనం




తెలుగు చలనచిత్ర పరిశ్రమ టాలీవుడ్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి స్పందన లేకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కొత్త కార్యక్రమాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సూచనలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను సీఎం రేవంతరెడ్డి కోరారు. అయితే ఈ విషయంపై సినీ పరిశ్రమ మౌనంగా ఉందని ఆయన అన్నారు.ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకరికి 'విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం' ప్రదానం సందర్భంగా రేవంత రెడ్డి కామెంట్స్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన కృషికి, విజయాలకు గౌరవంగా గద్దర్ అవార్డులను ప్రకటించాం. దీనిపై కార్యచరణ సిద్ధం చేయమని పరిశ్రమను కోరాం. సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరం' అని ముఖమంత్రి అన్నారు.

# రాయన్‌లో ఆకట్టుకున్న ధనుష్: మహేశ్ బాబు



ధనుష్ హీరోగా సందీప్ కిషన్, విజయ్ కాళిదాసు, దుషారా విజయన్, ఆపర్ణ బాలమురళి ప్రధాన పాత్రదారులుగా నటించిగా ఇటీవల థియేటర్లలో విడుదలై కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిత్రం 'రాయన్' విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతున్నది. ఈ చిత్రాన్ని కథానాయకుడు ధనుష్ స్వయంగా రచన చేసి దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల నుంచే కాకుండా తెలుగు, తమిళ సినీ సెలబ్రిటీల నుంచి కూడా ఊహించని విధంగా రెస్పాన్స్ వస్తోంది. సినిమాను పొగుడుతూ తమ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టులు పెడుతున్నారు.. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఈ రాయన్ సినిమాను తిలకించి మూవీ గురించి తన అభిప్రాయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. రాయన్ సినిమా అసాంతం ధనుష్ తన నటనతో ఆకట్టుకున్నాడని అంతేగాక బ్రిలియంట్‌గా డైరెక్ట్ చేశాడని ప్రకాశ్ రాజ్, సందీప్ కిషన్, ఎస్జే సూర్య ఇతర నటీనటులు అదర్భుతంగా నటించారని, మ్యాస్ట్రో రెహమాన్ సంగీతం ఎలక్ట్రిఫైయింగ్ ఉందని ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ చిత్రంపై పొగడ్తల వర్షం కురిపించారు. ÷ఖనికి ధనుష్ స్పందిస్తూ మీరు మా రాయన్ సినిమాను చూడడం ప్రశంసించడం హృదయాలను తట్టింది, మా టీమ్ అంతా థ్రిల్ ఫీలయ్యామని అన్నారు. ఎస్జే సూర్య మీ ట్వీట్ మాకు ఎంతో సపోర్టింగ్ ఉంది లవ్లీ ట్వీట్ లవ్ యూ బాబు గారు అంటూ రీ ట్వీట్ చేయగా సందీప్ కిషన్ , అపర్ణ బాల మురళిలు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగులో శ్రీలీల దూకుడు

తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్న మైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. ÷ూజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హోయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# తంగలాన్ చిత్రీకరణలో చర్మ సమస్యలు

## అనుభవనాలను వివరించిన మాళవిక

పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' చిత్రంలో నటించడం వల్ల చర్మ వ్యాధుల బారిన పడినట్టు మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ తెలిపారు. బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా.. దర్శకుడు పా.రంజిత్ కు చెందిన నీలం ప్రొడక్షన్‌తో కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో తెరకెక్కించారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ బంగారు గనుల్లో పనిచేసే తమిళ కూలీల ఇతివృత్తంతో పీరియాడికల్ మూవీగా దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన అనుభవాలను మాళవిక మోహనన్ తాజాగా వివరించారు. 'ఈ మూవీలో వైవిధ్యభరితమైన పాత్రలో నటించాను. వేషధారణ కూడా అలాగే ఉంటుంది. ప్రతి రోజూ మేకప్ వేసుకునేందుకు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేది. ఎర్రటి ఎండల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే నేత్ర సమస్యలతో పాటు చర్మవ్యాధులతో ఇబ్బంది పడ్డాను. దీనికి కారణం.. మండిపోయే ఎండలు. పాత్ర కోసం వాడిన దుస్తులు. వేసిన మేకప్. దాదాపు ఐదారు మంది స్కిన్ స్పెషలిస్టుల (వైద్యులు)ను సంప్రదించాల్సి వచ్చింది' అంటూ మాళవిక మోహనన్ ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.









Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written